క్లుప్తంగా

సీఎం వైఎస్ జగన్‌తోనే బీసీలకు న్యాయం



తోట్లవల్లూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే బీసీలకు న్యాయం జ రుగుతుందని సామా జిక కార్యకర్త మత్తే విజయనాగరాజు పేర్కొన్నారు. ఉయ్యూరు చెరకు అభివృద్ధి మండలి చైర్మన్‌గా వైఎస్సార్ సీపీ బీసీ నేత రాజులపాటి రామచంద్రరావు నియామకం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర అధ్యక్షుడు జంపాన శ్రీనివాసగౌడ్‌తో కలిసి నాగరాజు బుధవారం రాజులపాటి రామచంద్రరావును అభినందించటంతో పాటు ఘనంగా సత్కరించారు. సీఎం జగనన్న నాయకత్వంలో భవిష్యత్‌లో మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. రాజులపాటి జగదీష్, బొల్లా శివ పార్వతి పాల్గొన్నారు.

విద్యార్థులకు భోజనం ప్లేట్లు అందజేత



పామర్రు: స్థానిక రావి హరిగోపాల్‌నగర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు దాత సహకారంతో భోజనం ప్లేట్లను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం సరిపల్లి వెంకట రత్నాలు మాట్లాడుతూ మండల పరిధి జమీదగ్గుమిల్లి గ్రామానికి చెందిన గుడివాడ సాయిబాలాజీ జ్ఞాపకార్థం వారి తండ్రి గుడివాడ వెంకటేశ్వరరావు రూ.7 వేలు విలువ చేసే స్టీల్ ప్లేట్లను పాఠశాలలోని విద్యార్థులు భోజనం చేసేందుకు బహూకరించారన్నారు. కార్యక్రమంలో సహ ఉపాధ్యాయులు ఎం.రామ్మోహన్‌రావు, పి.విజయకుమారి, శౌంఠి అంకరవి, స్థానికులు మేడిశెట్టి నాగేంద్రరరావు, కె.వేణు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాల ఏర్పాటు



మండవల్లి: స్థానిక స్టేషన్ రోడ్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) ఆదేశాల మేరకు సీసీ రోడ్డు ఏర్పాటు చేశారు. రహదారి వెంబడి విద్యుత్ పోల్స్ పల్లంలో ఉన్న కారణంగా కొత్త విద్యుత్ పోల్స్‌ను బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మెండా ఝాన్సీ పనులను పరిశీలించారు. నాయకులు మెండా సురేష్, బోయిన నారాయణ, బోయిన సత్యనారాయణ, గాబ్రియల్, పాల్‌రాజు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

చల్లపల్లి: గత నెల 17న చల్లపల్లి ప్రధాన కూడలిలో పెట్రోల్ బంక్ వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పేలిన ఘటనలో మంటలు అంటుకుని గాయపడి చికిత్స పొందుతున్న మరో వృద్ధుడు కూడా మృతిచెందాడు. మోపిదేవి మండలం కాసానగర్‌కు చెందిన రిక్షా కార్మికుడు రామావత్తుల పంతులు (85) బంకు నుంచి రిక్షాలో నీళ్ల తీసుకుని వెళుతుండగా ట్రాన్స్ ఫార్మర్ పేలి పంతులు మీద పడటంతో ఆయన తీవ్ర గాయాలకు గురయ్యాడు. ఆయనను విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటినుంచి చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతిచెందాడు. పంతులు మృతదేహానికి పోస్టుమార్టం, శవ పంచనామా జరిపించి ఎస్ఐ సీహెచ్.చిన బాబు కేసు దర్యాప్తు చేపట్టారు. ఇదే ఘటనలో ట్రాన్స్‌ఫార్మర్‌లోని ఆయిల్, మంటలు పడి గ్రామానికి చెందిన మరో వృద్ధుడు పసుపులేటి చిన సాంబయ్య సెప్టెంబర్ 19న మృతి చెందిన విషయం తెలిసిందే.

శ్రీనివాసగౌడ్ సేవలు ప్రశంసనీయం



పమిడిముక్కల: బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర అధ్యక్షుడు, సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ సేవలు ప్రశంసనీయమని పమిడిముక్కల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.కిషోర్‌బాబు అన్నారు. సర్కిల్ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో శ్రీనివాసగౌడ్‌ను సత్కరించి మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. స్వార్థంతో పరుగులు తీస్తున్న ఈ ప్రపంచంలో సొంత లాభం కొంత మానుకొని గురజాడ అప్పారావు అడుగుజాడల్లో నడుస్తున్న శ్రీనివాసగౌడ్ లాంటి వాళ్లు సమాజానికి ఎంతో అవసరమన్నారు. ప్రజలకు, అధికారులకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న శ్రీనివాసగౌడ్‌ను అభినందించారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త మత్తే విజయ నాగరాజు పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థతో ప్రజల వద్దకే సేవలు

- ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ వెంకటరమణ
- బొమ్మినంపాడులో సచివాలయ భవనం ప్రారంభం



బొమ్మినంపాడులో సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ వెంకటరమణ

ముదినేపల్లిరూరల్: సచివాలయ వ్యవస్థతో ప్రభుత్వ సేవలన్నీ ప్రజల వద్దకే అందుతున్నాయని స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. మండలంలోని బొమ్మినంపాడు సచివాలయ నూతన భవనాన్ని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మానస పుత్రికగా సచివాలయ వ్యవస్థను అభివర్ధించారు. దీనివల్ల ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ పథకాలు పారదర్శకంగా సమర్థవంతంగా సకాలంలో అమలు అవుతున్నాయన్నారు. సచివాలయ సిబ్బందితో పాటు వలంటీర్లు తమ విధులను అంకితభావంతో నిర్వహిస్తూ ప్రజలకు సేవలందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇలాంటి సచివాలయ వ్యవస్థపై అసూయతో కొంతమంది వ్యక్తులు విమర్శలకు దిగజారడం శోచనీయమన్నారు. అలాంటి వ్యక్తులను ప్రజలు గమనిస్తూ భవిష్యత్తులో తగిన గుణపాఠం నేర్పాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో ప్రజలు ఆర్థికాభివృద్ధి చెందుతున్నారని చెప్పారు.

సీఎంను మరోసారి ఆశీర్వదించాలి..

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు అందని వారు సచివాలయాల్లో మళ్లీ దరఖాస్తు చేసుకుంటే సచివాలయ ఉద్యోగులు పరిశీలించి అర్హత ఆధారంగా పథకాలను మంజూరు చేస్తారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, ఎంపీటీసీ సభ్యురాలు దాసరి అరుణకుమారి, సొసైటీ అధ్యక్షుడు యర్రా శ్రీరాములు, నాయకులు మోట్రు ఏసుబాబు, కోమట విష్ణువర్ధన్, ఈడే వెంకటేశ్వరరావు, గంటా కోటేశ్వరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



యాకమూరు వద్ద వాహనదారులకు సూచనలిస్తున్న సీఐ కిషోర్‌బాబు

తోట్లవల్లూరు: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని పమిడిముక్కల సీఐ ఎం.కిషోర్‌బాబు హెచ్చరించారు. మండలంలోని యాకమూరు వద్ద ట్రాఫిక్ పరిస్థితిని ఆయన బుధవారం పరిశీలించారు. ఆర్‌అండ్‌బీ రహదారి వెంట టింబర్ డిపో ఉండటంతో తరచూ ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. దీనిపై సీఐ కిషోర్ బాబు దృష్టి సారించారు. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా టింబర్ డిపో యాజమాన్యం సహకరించాలని సూచించారు. లారీలు, గూడ్స్ ట్రక్కులు ఎక్కడ పడితే అక్కడ నిలపకుండా చూడాలన్నారు. వాహనదారులు ఇష్టానుసారం ప్రజలకు ఇబ్బంది కలిగేలా రోడ్డు వెంట వాహనాలు నిలిపితే శాఖా పరమైన చర్యలు తప్పవని కిషోర్‌బాబు పేర్కొన్నారు. ఎస్ఐ పి.విశ్వనాథ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ ఎండీ రఫీ

జుజ్జువరం(పామర్రు): జాతీయస్థాయి ఓపెన్ కరాటే పోటీల్లో మా విద్యార్థులు ప్రతిభ కనబర్చి విజేతలుగా నిలిచారని ఉషోదయ హైస్కూల్ ప్రిన్సిపాల్ ఎండీ రఫీ పేర్కొన్నారు. మండల పరిధి జుజ్జువరం గ్రామంలోని ఉషోదయ హైస్కూల్‌లో విజేతలైన విద్యార్థులను బుధవారం అభినందించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ఈ నెల 5వ తేదీన విజయవాడలో జరిగిన ఈ పోటీల్లో విద్యార్థులు పాల్గొని నైపుణ్యాలను ప్రదర్శించి విజయం సాధించారన్నారు. ప్రథమ స్థానంలో ఒకరు, ద్వితీయ స్థానంలో నలుగురు, తృతీయ స్థానంలో ఇద్దరు మొత్తం ఏడుగురు విజేతలుగా నిలిచారని చెప్పారు. విజేతలు బంగారు, వెండి కాంస్య పతకాలను, ప్రశంసా పత్రాలను సాధించారన్నారు. విజేతలను, వీరికి శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్ వీవీఎస్ రామకృష్ణలను ప్రిన్సిపాల్, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

బాణసంచా దుకాణాల ఏర్పాటుకు స్థల పరిశీలన



స్థలాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ నాగభూషణం, ఎస్ఐ నాగకల్యాణి తదితరులు

వెంట్రప్రగడ(పెదపారుపూడి): దీపావళి పండుగను పురస్కరించుకుని మండలంలోని వెంట్రప్రగడ గ్రామంలో బాణసంచా దుకాణాల ఏర్పాటుకు స్థలాన్ని తహసీల్దార్ వి.నాగభూషణం, ఎస్ఐ పల్లా నాగకళ్యాణి బుధవారం పరిశీలన చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. దుకాణాల వద్ద వ్యాపారులు ప్రమాదాలు జరగకుండా పటిష్ట జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అగ్ని ప్రమాదాలు జరిగితే మంటలు ఆర్పేందుకు ఇసుక బస్తాలు, డ్రమ్ముల్లో తాగునీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. నిబంధనలు పాటించకుంటే లైసెన్స్‌లు రద్దు చేస్తామని హెచ్చరించారు. ఎస్ఐ నాగకల్యాణి మాట్లాడుతూ.. వ్యాపారులు నిబంధనలు పాటించడంతో పాటు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ రవి కుమార్, వీఆర్వోలు చాట్ల అజయ్‌కుమార్, ప్రసాద్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



శ్రీహరిపురంలో శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ వెంకటరమణ

ముదినేపల్లి రూరల్: గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. మండలంలోని శ్రీహరిపురం పంచాయతీ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా మంజూరైన రూ.17 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రహదారులను ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులకు సమాన ప్రాధాన్యతనిస్తూ ముఖ్యమంత్రి పాలన కొనసాగిస్తున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన గ్రామాల్లోని పలు అభివృద్ధి పనులను ప్రస్తుత ప్రభుత్వం చేపట్టి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోందని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, సర్పంచ్ పరసా విశ్వేశ్వరరావు, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీ చొప్పర్ల సునీత, నాయకులు మోట్రు ఏసుబాబు, శీలం రామకృష్ణ, బొర్రా శేషబాబు, గణేషుల సురేష్, శింగనపల్లి రామకృష్ణ, రంగిశెట్టి నరసింహారావు, ఆనంద దాసు, శివనాగేంద్ర, రెడ్డి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

సహకార సంఘాల బలోపేతానికి కృషి



సమావేశానికి హాజరైన పీఏసీఎస్ అధ్యక్షులు, కార్యదర్శులు

కైకలూరు: కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా సహకార సంఘాల బలోపేతానికి కృషి చేయాలని ఏలూరు జిల్లా జాయింట్ రిజిస్ట్రార్ సహకార అధికారి ఎన్డీ మిల్టన్ చెప్పారు. కైకలూరు కేడీసీసీలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన సమావేశం బుధవారం జరిగింది. నాలుగు మండలాల నుంచి సొసైటీల అధ్యక్షులు, సెక్రటరీలు హాజరయ్యారు. సహకార అధికారి మిల్టన్ మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీసుకున్న సహకార సమృద్ధి నినాదం ద్వారా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు బలోపేతం అవుతాయన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను కిసాన్ సమృద్ధి కేంద్రాలుగా మార్చడానికి నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. అందరూ ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డివిజనల్ సహకార అధికారి అబ్దుల్ హాదీ, కైకలూరు అసిస్టెంట్ రిజిస్ట్రార్ బి.శ్రీనివాస గాంధీ, కై కలూరు బ్రాంచ్ మేనేజర్ పులి స్తోత్రరాజు పాల్గొన్నారు.

సేంద్రియ ఉత్పత్తులతో మానవాళికి మేలు

గూడూరు: సేంద్రియ విధానంలో సాగు చేసిన పంటల ఉత్పత్తులతో మానవాళికి ఎంతో మేలు జరుగుతుందని గూడూరు ఎంపీపీ సంగా మధుసూదనరావు అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో సేంద్రియ పద్ధతిలో పండించిన కూరగాయల విక్రయాలను బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ప్రారంభించారు. గూడూరు మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఫైజుల్ రహ్మాన్, వైస్ ఎంపీపీ నేతల కుటుంబరావు, నాయకులు గొరిపర్తి రవికుమార్, కరీముల్లా, నాగరాజు పాల్గొన్నారు.

నేటి బస్సు యాత్రను విజయవంతం చేయండి

పమిడిముక్కల: పామర్రు సెంటర్‌లో గురువారం మధ్యాహ్నం 3 గంటలకు జరిగే సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు యలమంచిలి గణేష్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారన్నారు. మండలం నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని కోరారు.

కబడ్డీ క్రీడాకారిణికి అభినందన

మండవల్లి: లింగాల విద్యార్థిని పులవర్తి దీవెన అండర్ – 19 జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన సందర్భంగా ఆమెను సర్పంచ్ బోయిడి ధనలక్ష్మి రాధిక బుధవారం అభినందించారు. ఆమె మాట్లాడుతూ జాతీయ జట్టులో కూడా రాణించి, పేరు ప్రఖ్యాతులు తేవాలని ఆకాంక్షించారు. విద్యార్థినిని అభినందించిన వారిలో బోయిడి సురేష్ తదితరులు ఉన్నారు.

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

మండవల్లి: ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు మండవల్లి గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాయాధికారి షేక్ పర్వీన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని కోరారు.

నేటి నుంచి డీబీటీ, నాన్ డీబీటీ బోర్డుల ప్రదర్శన

మండవల్లి: రాష్ట్ర ప్రభుత్వం నాలుగేళ్లుగా అమలు చేస్తున్న డీబీటీ, నాన్ డీబీటీ పథకాల బోర్డులను ఈనెల 9వ తేదీ నుంచి ఆయా సచివాలయాల వద్ద ప్రదర్శించనున్నట్లు ఎంపీడీవో సీకే వెంకటరమణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు ఈ ప్రదర్శన నిర్వహిస్తామన్నారు. 9వ తేదీ ఉనికిలి, 10న తక్కెళ్లపాడు, 14న పుట్లచెరువు, 15న అయ్యవారి రుద్రవరం, 16న భైరవపట్నం, 17న చింతపాడు, 20న గన్నవరం, 21న ఇంగిలిపాకలంక, 22న కానుకొల్లు, 23న కొవ్వాడలంక గ్రామ సచివాలయాల పరిధిలో బోర్డులను ప్రదర్శిస్తామని తెలిపారు.

నేడు హుండీ కానుకల లెక్కింపు

గుడివాడటౌన్: స్థానిక బంటుమిల్లి రోడ్డులో వేం చేసి ఉన్న శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం(పెద్ద శివాలయం) హుండీ కానుకల లెక్కింపు గురువారం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో నటరాజన్ షణ్ముగం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ ప్రాంగణంలో ఉదయం 10 గంటలకు దేవదాయ, ధర్మదాయ శాఖ తనిఖీ అధికారులు, పాలక మండలి సభ్యుల సమక్షంలో హుండీ కానుకలు లెక్కింపు చేస్తామన్నారు. ఆసక్తి గల భక్తులు ఈ లెక్కింపులో పాల్గొనాలని ఈవో కోరారు.

19 మందికి ఉద్యోగాలు

మచిలీపట్నంటౌన్: జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన మినీ జాబ్‌మేళాలో 19 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. నగరంలోని జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో ఈ జాబ్‌మేళా నిర్వహించారు. జాబ్‌మేళాలో ఎస్‌బీఐ క్రెడిట్‌కార్డ్స్, ఫోన్‌పే, అపోలో ఫార్మసీ కంపెనీలు పాల్గొన్నాయి. 50 మంది అభ్యర్థులు పాల్గొనగా 19 మందికి ఉద్యోగాలు లభించాయి. కార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారి డి. విక్టర్‌బాబు, యంగ్ ప్రొఫెషనల్స్ ఎస్. జయరాజు, డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్‌మెంట్ అడిషనల్ ఎగ్జిక్యూటివ్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

స్వల్పకాలిక శిక్షణకు దరఖాస్తు చేసుకోండి

గుడివాడటౌన్: స్థానిక కేబీఆర్ ప్రభుత్వ ఐటీఐ కళాశాల నందు స్కిల్స్ హబ్ ఇనిషియేటివ్(ఎస్‌హెచ్ఐ) ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న స్వల్పకాలిక శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలని ఐటీఐ ప్రిన్సిపాల్ జి.హరిధర్మేంద్ర బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి పాసైన ప్రతి ఒక్కరూ శిక్షణకు అర్హులన్నారు. అసిస్టెంట్ టెక్నీషియన్స్, ఎయిర్ కండిషన్, సోలార్ ప్యానల్ ఇన్‌స్టాలేషన్, డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సులకు శిక్షణ ఇస్తామన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 20వ తేదీలోగా ఐటీఐ కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. పూర్తి వివరాలకు 08674 – 295953, 82975 74757 నంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

నేడు గుడివాడకు ప్రజా రక్షణ భేరి బస్సు యాత్ర

గుడివాడటౌన్: రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న మతోన్మాద బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించడానికి సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా రక్షణ భేరి బస్సు యాత్ర గురువారం పట్టణానికి విచ్చేస్తున్నట్లు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఆర్సీపీ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బస్సు యాత్ర మధ్యాహ్నం 3 గంటలకు గుడివాడ కొత్త మున్సిపల్ కార్యాలయం వద్దకు చేరుకుంటుందని, అక్కడ భారీ బహిరంగ సభ జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను, ప్రజా వ్యతిరేక నిర్బంధ విధానాలను నాయకులు వివరిస్తారన్నారు. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని ఈ సభను జయప్రదం చేయాలని కోరారు.

విద్యుత్ విజిలెన్స్ అధికారుల తనిఖీలు



గుడివాడలో మాట్లాడుతున్న విజిలెన్స్ అధికారులు

గుడివాడటౌన్: విద్యుత్ శాఖాధికారులు గుడివాడ డివిజన్–2 పరిధిలో బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. విజిలెన్స్ ఎస్ఈ ఎం.అల్ఫాన్స్ నేతృత్వంలో అధికారులు 49 బృందాలుగా ఏర్పడి పలు ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. విద్యుత్ వినియోగంలో అక్రమాలకు పాల్పడుతున్న వారిపై భారీగా జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా సబ్ స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. 49 బృందాలు 2,980 గృహ సర్వీసులు, 222 వాణిజ్య సర్వీసులు తనిఖీలు చేశారన్నారు. వాటిలో 191 సర్వీసుల్లో అదనపు లోడ్ వినియోగం గుర్తించామని తెలిపారు. మొత్తం 276 కిలోవాట్లు విద్యుత్ దుర్వినియోగం అయినట్లు గుర్తించి వారి వద్ద నుంచి రూ.5 లక్షల 52 వేలు జరిమానాలు విధించామన్నారు. అనుమతించిన కేటగిరిలు కాకుండా వేరే కేటగిరిల్లో విద్యుత్ వినియోగిస్తున్న ఇద్దరు వినియోగదారులకు ఒక్కొక్కరికీ రూ 10 వేలు జరిమానా విధించినట్లు తెలిపారు. విద్యుత్ చౌర్యం చట్టరీత్యా నేరమని అలా విద్యుత్ దుర్వినియోగపరుస్తున్న వారి వివరాలను 94408 12362, 63 నంబర్లకు సమాచారం ఇవ్వాలని వినియోగదారులను కోరారు. కార్యక్రమంలో ఈఈ టి.రామకృష్ణ, గుడివాడ టౌన్ డీఈఈ జి.వెంకటేశ్వర్లు, డి–2 ఏఈఈ భానుప్రకాష్, డివిజన్ పరిధిలోని ఏఈలు, జేఈలు, లైన్ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

బోధనా విధానాలపై పట్టు సాధించాలి



ఉపాధ్యాయులకు సూచనలిస్తున్న రామ్ బాలాసింగ్

గుడివాడటౌన్: బోధనా విధానాల్లో ప్రభుత్వం తెస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యాబోధన చేయాలని గుడివాడ డివిజన్ రెవెన్యూ ఇన్‌చార్జ్ రామ్ బాలాసింగ్ ఆదేశించారు. స్థానిక ఏజీకే హైస్కూల్‌లో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో బుధవారం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యా శాఖాధికారులతో సమావేశం నిర్వహించారు. తొలుత కాంప్లెక్స్‌ను ఉద్దేశించి విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ప్రవీణ్ ప్రకాష్ సందేశాన్ని పురస్కరించుకుని ఫిక్రి అమలు, విద్యోపకరణాల వినియోగం, నూతన విద్యావిధానంలో వస్తున్న మార్పులు, ప్రభుత్వం ఇస్తున్న ఆదేశాలు, తనిఖీలు, ఇతర అంశాలపై ప్రధానోపాధ్యాయులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. రానున్న రోజుల్లో ఇదే విధానాన్ని కొనసాగిస్తూ ఉత్తమ బోధన అందేందుకు ప్రధానోపాధ్యాయులు తమ, తమ పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు దశ, దిశ నిర్దేశించాలన్నారు. ప్రత్యేకించి రానున్న 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడానికి తీసుకోవల్సిన చర్యలను వివరించారు. ఈ క్రమంలో విద్యాబోధన జరగాలన్నారు. కార్యక్రమంలో గుడివాడ ఎంఈవో – 2లు బాలాజీ, జి.డేవిడ్‌రాజు, స్కూల్ కాంప్లెక్స్ ఇన్‌చార్జి నర్సమాంబ, డీసీఈబీ సెక్రటరీ జానీ సాహెబ్, ఆర్పీలు జగదీశ్వరరావు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల వద్ద భారీ అన్నసమారాధనలు



కైకలూరులో భోజనాలు వడ్డిస్తున్న ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్ కుటుంబ సభ్యులు



గుడివాడలో అన్నసమారాధన నిర్వహిస్తున్న నిర్వాహకులు

గుడివాడటౌన్: స్థానిక 8వ వార్డు శ్రీరామ్‌పురంలో వేం చేసి ఉన్న శ్రీ బాల కనక దుర్గ అమ్మవారి దేవస్థానంలో బుధవారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. టూ టౌన్ సీఐ తులసీధర్ ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ.. దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించిన సందర్భంగా శాంతి నిమిత్తం ఈ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించామన్నారు. గత 30 ఏళ్లగా కార్యక్రమాలను విజయవంతంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు ఎర్రపోతు అర్జున్, బీసీ సంఘం పట్టణ అధ్యక్షుడు దారం నరసింహారావు, వైఎస్సార్ సీపీ నాయకురాలు మూడెడ్ల ఉమ, పాలక వర్గ సభ్యులు గానుగుల రాజా, కిషోర్, మచ్చు పద్మ, వై.కోటేశ్వరరావు, దుర్గాచారి పాల్గొన్నారు.

అఖండ అన్నసమారాధన

కైకలూరు: స్థానిక శ్యామలాంబ తల్లి దేవస్థానంలో చండీ మహాయాగ సహిత దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలను గత నెల 15 నుంచి 24వ తేదీ వరకు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ముగింపు సందర్భంగా అమ్మవారి దేవస్థానం వద్ద బుధవారం అఖండ అన్నసమారాధన జరిగింది. 12వేల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. శ్రీమన్నారాయణ గోష్టి, సత్య సాయి సేవా సమితి, సాయిబాబా భజన మండలి సభ్యులు సేవలు అందించారు. ఆలయ ఈవో వీఎన్‌కే శేఖర్ ఆధ్వర్యాన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) సతీమణి వీరాకుమారి, కుమారుడు శ్యామ్, ఎంపీపీ అడవి కృష్ణ, శ్యామలాంబ, రామలింగేశ్వర, వెంకటేశ్వరస్వామి దేవస్థానాల చైర్మన్లు గుర్రం రాంబాబు, బూరుబోయిన మోహనరావు, బొప్పన శివకుమార్, శ్యామలాంబ దేవస్థాన గౌరవాధ్యక్షుడు జంపన రామలింగరాజు, దేవాలయాల ధర్మకర్తలు పాల్గొన్నారు.

రైతులకు మెరుగైన సేవలు అందించండి

కోనేరుసెంటర్: నూతన పాలకవర్గం రైతులకు మెరుగైన సేవలు అందించి వారి అభిమానాన్ని పొందాలని బందరు, పామర్రు ఎమ్మెల్యేలు పేర్ని నాని, కైలే అనిల్‌కుమార్ అన్నారు. మచిలీపట్నం మార్కెట్‌యార్డు కమిటీ నూతన పాలకవర్గంలో ఎమ్మెల్యే పేర్ని నాని బుధవారం ప్రమాణ స్వీకారం చేయించారు. పేర్ని నాని మాట్లాడుతూ నూతన పాలకవర్గం మార్కెట్ యార్డు అభివృద్ధికి మరింత కృషి చేయాలన్నారు. నిబద్ధత కలిగిన నాయకుడి ఆధ్వర్యంలో నడుచుకునే మనమంతా ఆయన ఆలోచనలకు అనుగుణంగానే పాలన సాగించాలని చెప్పారు. చైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్న డేవిడ్ రైతులకు అందుబాటులో ఉండేలా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి వై ఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి డేవిడ్ పేరును ప్రతిపాదించగానే అంగీకరించారని తెలిపారు. అందుకు ముఖ్యమంత్రికి నూతన పాలకవర్గం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాతనే రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల్లోని నాయకులకు సముచిత స్థానాలు లభిస్తున్నాయన్నారు. ఇదంతా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఘనతేనని చెప్పారు. పేర్ని కిట్టు మాట్లాడుతూ రాష్ట్రంలో పోటీలేని రాజకీయ నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డేనని చెప్పారు. గాడెల్లి డేవిడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇంతటి బాధ్యతను అప్పగించిన ఎమ్మెల్యే పేర్ని నాని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటానన్నారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, డెప్యూటీ మేయర్లు మాడపాటి విజయలక్ష్మి, శీలం భారతి, మునిసిపల్ మాజీ చైర్మన్ షేక్ సిలార్‌దాదా, మాజీ డెప్యూటీ మేయర్లు లంకా సూరిబాబు, బందెల కవిత, జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు జన్ను రాఘవరావు, మార్కెట్ యార్డు కమిటీ మాజీ చైర్మన్ అచ్చేబా, వైస్ చైర్మన్ తోట సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు లంకే వెంకటేశ్వరరావు, అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ బొర్రా విఠల్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ బూరగడ్డ రమేష్‌నాయుడు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు శ్రీకాకుళపు నాగేశ్వరరావు, బందెల థామస్ తదితరులు పాల్గొన్నారు.